విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ప్రభుత్వం డీఎస్సీని విడుదల చేయాలి

-రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్

-30న విజయవాడలో మహాధర్నా

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని విడుదల చేయాలని, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సంతపేట సిపిఐ కార్యాలయంలో వామపక్ష సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్.మస్తాన్ షరీఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నాలు మాట్లాడారు. మెగా డీఎస్సీ ద్వారా 55వేల ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, 2 పోస్టులు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షలలో విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. ఆ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు నెలలు గడుస్తున్నప్పటికీ ఫిజికల్ టెస్టులను నిర్వహించలేదని తెలిపారు. దాంతో రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు మనోవేదనకు గురై ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ టెస్టులను నిర్వహించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను, వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, మే 30వ తేదీన నిరుద్యోగ మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్వహించనున్న ధర్నాకు తమ విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ నగర కార్యదర్శి త్రినాద్, ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి రాఖీ, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు శివ వర్మ, ఏఐవైఎఫ్ నాయకులు బాదుల్లా, విద్యార్థి యువజన సంఘాల నాయకులు నియాజ్, మౌళి, అక్షయ్, దాసు, తదితరులు పాల్గొన్నారు

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలి :సిపిఐ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: గత ప్రభుత్వ సమయంలో కందుకూరు పట్టణంలోని ఎస్ ఎస్ ట్యాంక్ సమీపంలో 1408 మంది పేదలకు ప్రభుత్వం సర్వే చేసి పేదలను గుర్తించే అందజేసిన టి డ్కో గృహాలను గత ప్రభుత్వంలో లబ్ధిదారులైన పేదలందరికీ అందజేయాలని సిపిఐ నియోజకవర్ కార్యదర్శి బి సురేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలపై పురపాలక సంఘం అధికారులు ఈ మధ్యన కొంతమందికి బ్యాంకు రుణాలు రాలేదని రద్దు చేస్తామని నోటీసులు జారీ చేయడం అన్యాయమని అన్నారు బ్యాంకుల చేత రుణాలు ఇప్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అధికారులు పేదలకు నోటీసులు జారీ చేయటం ఏమిటని ప్రశ్నించారు కొంతమంది బ్యాంకర్లు పొదుపు గ్రూపులో లేని లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయమని పేర్కొంటున్న సందర్భంలో పేదల పరిస్థితి ఏమిటో ప్రత్యేక మార్గాలను అన్వేషించాల్సిన అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా టిడ్కో గృహాలు ఇస్తామని లబ్ధిదారులను ఆశ చూపిస్తూ కాలయాపన చేస్తున్నారని ఇప్పటికే ఇల్లు కుక్కలకి విష ప్రాణులకి నిలయంగా మారాయని వాటి కాల పరిమితి తగ్గిపోతుందని మున్సిపల్ అధికారులు లబ్ధిదారులకు త్వరగా ఇవ్వాలని ఏ ఒక్క పేదవారికి అన్యాయం జరిగిన సిపిఐ ముందుండి ఉద్యమిస్తుందని సురేష్ బాబు పేర్కొన్నారు.

జిపిడిపి అవార్డుకు ఎంపికైన కొండ సముద్రం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: కందుకూరు నియోజకవర్గ పరిధిలో 2022 బి 2023 లో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించి నిధులను సక్రమంగా వినియోగించిన పంచాయతీలకు ప్రకటించిన జిపిడిపి అవార్డుకు వలేటివారిపాలెం మండలం కొండ సముద్రం పంచాయతీ ప్రథమ స్థానంను దక్కించుకుంది. పంచాయతీ సర్పంచ్ మన్నం వెంగమ్మ వెంకట రమేష్, కార్యదర్శి సమన్వయంతో గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మన్నం వెంగమ్మ మాట్లాడుతూ ఆ ప్రణాళికలో నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను అభివృద్ధి పరచడంలో అగ్ర భాగాన నిలిచింది. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్య చర్యలకు 15వ ఆర్థిక సంఘంలలో 60 శాతం నిధులను వెచ్చించి ప్రజలకు శుద్ధ జలాన్ని ఇవ్వటంతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో ప్రజల ఆరోగ్యం మెరుగైందని తెలిపారు. రహదారులకు మరమ్మత్తులు, గ్రామ, రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు, చిల్ల మొక్కలు తొలగించడం, తదితర మరమ్మత్తులకు 40 శాతం నిధులను వెచ్చించామని చెప్పారు. ప్రథమ అవార్డు కింద రూ. 50 వేలు నగదును పంచాయతీ ఖాతాకు ప్రభుత్వం జమ చేసిందని చెప్పారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులకు సహకారం అందించిన ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నానని సర్పంచ్ మన్నం వెంగమ్మ అన్నారు.

నర్సులు చేస్తున్న సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులు చేసిన సేవలు ఎనలేని వి అని కోవూరు ఏఎంసీ చైర్మన్. పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి తెలిపారు కోవూరులోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ఆరోగ్య కేంద్రంలోనూ ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 15 మంది నర్సులను శాలువా మెమెంటో గిఫ్ట్ లతో ప్రత్యేకంగా . సత్కరించిసన్మానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చే రోగులకు నర్సులు చేస్తున్న సేవలు నిరుపమానం అన్నారు. మహమ్మారి కరోనా సమయంలో సొంత బంధువులే రోగి దగ్గరకు రాని పరిస్థితుల్లో కూడా నర్సులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు మదర్ తెరిసా వారసులైన వారు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ విజేత మాట్లాడుతూ ప్రభావతిచారిటబుల్ ట్రస్ట్. గత రెండు సంవత్సరాలుగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు. నరసింహ మూర్తి మాట్లాడుతూ తల్లి గర్భంలో నుంచి వచ్చిన బిడ్డను సురక్షితంగా మాతృమూర్తి దగ్గరకు చేర్చడంలో నర్సులు చేస్తున్న సేవలు కొనియాడ తగినవన్నారు. నర్సులు చేస్తున్న సేవలకు కొలమానం ఏదీ లేదన్నారు ఇంకా ఏ కార్యక్రమంలో నేతలు అనూప్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు హితేష్ కుమార్ మారుతి తన్మై సూచనలు చేశారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి. స్వీట్లు పంపిణీ చేశారు.



నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లో పర్యటన సందర్భంగా విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

ఇద్దరికి తోపుడుబండ్లు అందజేసిన ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావులి శుక్రవారం తోపుడుబండ్లు అందజేశారు. చిరు వ్యాపారాలు చేసుకుంటున్న కట్టా కోటేశ్వరమ్మ, గుర్రం మంగయ్య లకు ఆయన తోపుడుబండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకటసుబ్బారావు, వలేటివారిపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, దొండిమద్దెల నాగభూషణం, వడ్డెళ్ళ వెంకట్రావు, చిమ్మిరి సురేష్, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, కంసాని మయూరి, లింగాబత్తిన మాల్యాద్రి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే: కాకాణి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, అనికేపల్లి గ్రామంలో రూ.2.70 కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను, రూ.2.30 కోట్లతో నిర్మించిన సైడు డ్రైన్ల ను మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనికేపల్లి గ్రామ సచివాలయ పరిధిలో 2వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, వివిధ పథకాల కింద వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు కావలి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ చుక్కల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి రైతులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రైతులకు హక్కు పత్రాలను అందచేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తుది దశకు చేరుకున్నదని, మరో రెండు వారాల లోపు ఈ కార్యక్రమం పూర్తి కానున్నట్లు మంత్రి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు కోరిన, గుర్తించిన సమస్యలను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవసరమైన సైడు కాలువలు, రోడ్లు, సాగునీరు, త్రాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు అందించడం జరుగుచున్నదని, అదే విధంగా జిల్లాలో రైతులకు రెండో పంటకు సాగు నీరు ఇస్తామని ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో రైతులకు అవసరమైన అన్నీ సేవలు రైతు ముంగిటకే ప్రభుత్వం అందించడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వ జోక్యం లేకుండానే రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కంటే 10 నుంచి 15 శాతం అదనంగా మద్దతు ధర వచ్చిందని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమగ్రంగా, సంపూర్ణంగా అమలు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. మంత్రి వెంట వివిధ శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధిలు, వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జీ వో నెంబర్ 1 ను న్యాయస్థానం రద్దు చేయడం హర్షదాయకం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధులు సాబీర్ ఖాన్ కువ్వారపు బాలాజీలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బ్రిటిష్ కాలం నాటి జీవోను తీసుకొచ్చారని, వాక్ స్వేచ్ఛను హరించే, ఆర్టికల్ 19 కు వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ వన్ ను ఉన్నత న్యాయస్థానం రద్దు చేయడం హర్షదాయకం అన్నారు. సమాజంలో ప్రజా వ్యతిరేక విధానాలు చేపట్టినప్పుడు, దానికి వ్యతిరేకంగా గళం విప్పే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందని, అందుకు తూట్లు పొడుస్తూ జీవో నెంబర్ వన్ తీసుకొని వచ్చారని అన్నారు.వైసిపి నాయకులు చేస్తున్న అరాచకాలు అక్రమాలు బయటపడతాయి అన్న ఉద్దేశంతో టిడిపి నాయకులను తిరగనివ్వకూడదు, రోడ్‌షోలు పెట్టనివ్వకూడదు అన్న కుట్రపూరితమైన చర్యతో తీసుకొచ్చిన జీవోను న్యాయస్థానం కొట్టి వేసిందని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌ను జగన్ మోహన్ రెడ్డి డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌గా దోపిడీ ఆంధ్రప్రదేశ్‌గా, కబ్జా ఆంధ్ర ప్రదేశ్ గా, లిక్కర్ ఆంధ్ర ప్రదేశ్ గా మార్చేశారనీ, నేస్తమాలు న్యాయం జరుగు తుంది కాబట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇంకా సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం శస్యశ్యామలంగా ఉండాలన్న, అగ్రగామిగా నిలవాలన్న, అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు.

వైద్య రంగంలో నర్సుల పాత్ర ఉన్నతమైనది

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి నర్సులు అందిచిన సేవలను దేశం గుర్తు పెట్టుకుంటుంది వేదాయపాలెంలోని శ్రీదుర్గా ఎడ్యుకేషనల్ సొసైటీ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ నర్స్ ఉమా మహేశ్వరికి చిరు సత్కారం.వైద్య రంగంలో నర్సుల పాత్ర ఉన్నతమైనదని, రోగుల పట్ల అమ్మ లాంటి వారి ఆదరణ ఎవ్వరూ మరువలేనిది అని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేదాయపాలెంలోని శ్రీదుర్గ ఎడ్యుకేషనల్ సొసైటీ నందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మరియు పి.ఎం.పి. అసోసియేషన్, రూడ్స్ చారిటబులు ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న సీనియర్ నర్స్ ఉమా మహేశ్వరి గారిని సత్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన నర్సింగ్ విద్యార్థినులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.మానవత్వం, సేవా గుణాల సమ్మిళితంగా సేవలు అందించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకోవటం గర్వకారణమన్న పరవస్తు నాగసాయి సూరి, ఇటలీ ఆస్పత్రుల్లో శుచి, శుభ్రత అధ్వాన్నంగా ఉండి ఇన్ఫెక్షన్ల కారణంగా ఎంతో మంది మరణిస్తున్న రోజుల్లో నైటింగేల్ సేవలు అందించారని, ప్రతి రోజు రాత్రి దీపం పట్టుకుని అందరి బాగోగులు గమనిస్తూ ఆమె అందిచిన సేవలకు గాను, ది లేడి విత్ ద ల్యాంప్ గా ఆమెను గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో నర్సులు సేవలు అందించాలని సూచించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ నాడు ఫ్లోరెన్స్ నైటింగేల్ అందించిన సేవలకు మించిన సేవలను కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రపంచ వ్యాప్తంగా నర్సులు అందించారని, వారి సేవలను ప్రపంచం గుర్తు పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ముందు వరుసలో పోరాడుతూ తమ ప్రాణాలను కోల్పోయిన నర్సుల స్మృతికి ఆయన నివాళులు అర్పించారు. ఇదే స్ఫూర్తి నర్సుల నుంచి భవిష్యత్ లోనూ కొనసాగాలని ఆకాంక్షించారు.పి.ఎం.పి. అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ, వైద్యులు అందించే సేవల కంటే అమ్మలా రోగులను ఆదరించే నర్సుల మానవీయ సేవలే రోగాన్ని సగం నయం చేస్తాయని పేర్కొన్నారు. ఉత్తమ నర్సులకు రాష్ట్రపతి ఏటా అవార్డులు అందించటమే వారి గొప్పతనానికి, ప్రాధాన్యతకు నిదర్శమని తెలిపారు. మనపని మనం చేస్తుంటే గుర్తింపు తనంతట అదే వస్తుందని సూచించారు. నర్సింగ్ ను ఓవృత్తిగా మాత్రమే చూడొద్దన్న ఆయన, మానవత్వం - సేవా గుణాలతో సేవలు అందించే నర్సులను మాతృ దేవతా స్వరూపాలుగా ప్రజలు గౌరవిస్తారని తెలిపారు.రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రసూల్ మాట్లాడుతూ మాతృదేవతకు ప్రతిరూపమైన నర్సులు సేవలకు కోవిడ్ సమయంలో ప్రపంచమంతా మొక్కిందని, వారిని గౌరవించుకోవటం ప్రతి ఒక్కరి విధి అని తెలిపారు. “నీ పని కేవలం ఊడ్వడమే అయినప్పటికీ, ప్రపంచంలోమరెవ్వరూమనల్నిఅధిగమించలేనంత ఉత్తమంగా ఆపని ఉండాలి” అన్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వర్య పలుకులను గుర్తు చేసిన ఆయన, ఇదే స్ఫూర్తితో నర్సింగ్ విద్యార్థినులు తమ జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రిన్సిపాల్ దుర్గ రెడ్డి, కరస్పాండెంట్ ప్రదీప్, వినోదిని, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో నేతలు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఖండిస్తున్నామంటూ నేతలు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రభుత్వ పాలనా విధానాలపై ఆర్డీవో కార్యాలయ ఏవో శ్యామలమ్మకు వినతి రూపంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.సురేంద్ర రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు ఎస్. సురేష్ రెడ్డిలు మాట్లాడారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ పనులకు వైసిపి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు ఆపివేయడంతో, పనులు ఆగిపోయాయని తెలిపారు. నగరానికి శుద్ధిచేసిన త్రాగునీరు అందించే రక్షిత మంచినీటి పథకం గత ప్రభుత్వం పనులు 90 శాతం పూర్తి చేసిందని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఆ రక్షిత మంచినీటి పథకం పనులను ఆపివేయడం ఎంతవరకు సబ్బు బని ప్రశ్నించారు. వెంకటేశ్వరపురం, అల్లిపురంలో సుమారు పదివేల డిట్కో గృహాలు పూర్తయ్యాయని, ఆ ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు ప్రభుత్వం ఇవ్వలేదని, దాంతో ఆ గృహాల ఉన్న కిటికీలు, తలుపులు తదితర సామాగ్రిని దొంగలు దోచుకు వెళుతున్నారని ఎద్దేవా చేశారు. అలాగే చెత్త సేకరణ అవినీతిగా మారిందని ఆరోపించారు. నగరవ్యాప్తంగా చెత్త సేకరణ చేసి, సేకరించిన చెత్తను నేరుగా దొంతల డంపింగ్ యార్డ్ కు తరలించాల్సి ఉందని తెలిపారు. అందుకు భిన్నంగా సేకరించిన చెత్తను బోడి గాడి తోట వద్ద తరలించి, మరల అక్కడ నుంచి దంతాల డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారని అన్నారు. దాంతో రవాణా చార్జీల పేరుతో పలువురు వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ నిధులతో చెత్త సేకరణ కోసం వాహనాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ వాహనాల ద్వారా చెత్త సేకరిస్తున్నామనే నెపంతో, ప్రతి ఇంటి నుంచి చెత్త పన్ను వసూలు చేయడం ప్రజా వ్యతిరేక చర్యని అన్నారు. అలాగే ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను పెంచడంతో ప్రజలకు పెనుబారంగా మారిందన్నారు. నగర పరిధిలో సుమారు వేలకోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన, పలు ప్రాజెక్టులు ప్రజలకు ఉపయోగపడకుండా రాష్ట్ర ప్రభుత్వం చేయడం నేరం అవుతుందన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల, వైఫల్యాల పై ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ధర్నాలో జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ, బిజెపి జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్, నాయకులు విట్టపు లలితారామ్, కాయల మధు, పొట్లూరు శ్రీనివాసులు తదితరు పాల్గొన్నారు.

గ్రంధాలయ సమ్మర్ క్యాంపు ప్రారంభం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల శాఖా గ్రంధాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంధాలయ శాఖ సంచాలకుల ఉత్తర్వులు మరియు ఛైర్ పర్సన్ ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ నోటు ఉత్తర్వులు ప్రకారం పాఠశాల విద్యార్థునీ, విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన గ్రంధాలయ భవన దాత సుచరిత రెడ్డి మరియు ఓగుబోయిన శ్రీను, ఫిజికల్ డైరెక్టర్ కరేడు విచ్చేసినారు. ముందుగా సూచరితరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజుల్లో ఎంత ధనం ఉన్నా చదువును మించిన ఆయుధం లేదని,విదేశాల్లో సైతం నేను రాణించానంటే దానికి ముఖ్య కారణం చదువేనని,ఈ గ్రామంలో చదువుకునే ప్రతి వారికీ నేను సహాయ పడగలనని ప్రతి వాళ్ళు మంచి ఉద్యోగాలలో స్థిర పడాలని ఈరోజు ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి చిన్నారిని దీవించారు. మరో అతిధి ఓగుబోయిన శ్రీను మాట్లాడుతూ మేడం చెప్పినట్లు చదువు మనిషిని సమాజంలో ఏ స్థాయికి తీసుకెళుతుందో నేనే నిదర్శనం అని,నేను ఒక పూర్ స్టూడెంట్ స్థాయి నుండి మెరిట్ స్టూడెంట్ స్థాయికి ఎదగటానికి కారణం ఈ గ్రంధాలయమే కారణం అనీ, పిల్లలు ముందు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి అనీ, పిల్లకు చక్కటి స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు.

విద్యార్థులకుఉచిత బోధన

విశాలాంధ్ర కలువాయి : ప్రభుత్వం ఆదేశాలు మేరకు విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపుతూ ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతులలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సిద్ధం చేయుటలో భాగంగా బివిఎస్ఆర్ జడ్పీ హైస్కూల్ కలువాయి నందు మే 2నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు అలాగే మే 8నుండి పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉ.8-30గం.ల నుండి 12-30గం.ల వరకు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయుల ద్వారా క్లాస్‌లు నిర్వహించటం జరుగుతుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులతో పాటూ కాలేజీలో జాయిన్ కావచ్చునన్నారు. 2023-24 సంవత్సరం బాలికలకు ఆంగ్ల మాంద్యమంలో బైపిసి, ఎంపిసి కోర్సు ఈ పాఠశాలలో ఉన్నందున ఎలాంటి ఆటంకం లేకుండా రెగ్యులర్ విద్యార్థులు మాదిరిగానే విద్యాభ్యాసం కొనసాగించవచ్చునని పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎస్ జనార్దన్ రెడ్డి తెలిపారు.

పేదలకు ఉచిత వైద్య శిబిరాలు అవసరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: పేద ప్రజలు తమ ఆరోగ్యాలను ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆరోగ్యాన్ని చూపించుకోలేక పోతున్నారని అలాంటి వారందరినీ ఆదుకోవాలంటే ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను దాతలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఉప సర్పంచ్ తిన్నేలపూడి బ్రహ్మానందంలో తెలిపారు. మండలంలోని పంటపాలెం పంచాయతీ కార్యాలయంలో శంభుకార్ప్, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటపాలెం పంచాయతీ పరిధిలో పరిశ్రమల ఏర్పాటు వల్ల కాలుష్యం అధికంగానే ఉందన్నారు. అందు వల్ల కార్పొరేట్ సంస్థలు పేద ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు అన్ని వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల్సిన ఉందని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరంలో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 30 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించడం జరిగిందని, వారందరికీ కూడా ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరుగుతుందని, అలాగే మిగిలిన వారి అందరికి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జెరీసా, సులోచన, భావని, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

22న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారిత మంత్రిత్వ శాఖ మరియు %ూరా×వీజూ% వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం వారి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో విభిన్న ప్రతిభావంతులకు (దివ్యాంగులు) ఉపకరణాలు పంపిణీ చేసేందుకు గుర్తింపు శిబిరాన్ని ఈ నెల 22న నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహిస్తారు. కావున మీ మండలం/పంచాయతీ/గ్రామము/ మున్సిపాలిటి/వార్డుల యందు విభిన్న ప్రతిభావంతులు సర్టిఫికేట్లు తీసుకుని 22.వతేది ఉదయం 10.00 గంటల నుండి ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగు గుర్తింపు శిబిరానికి హాజరయ్యే విధంగా చూడాలన్నారు.

40 లక్షలతో డ్రైనేజీ పనులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని పంటపాలెం పంచాయతీ పరిధిలో 40 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులను చేస్తున్నట్టు సర్పంచ్ ఆలపాక శీనయ్య తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని మంగళ గుంట కాలనీ, సివి శేషారెడ్డి గిరిజన కాలనీలలో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీలు పర్యటించగా స్థానికులు డ్రైనేజీ సమస్య తీర్చాలని కోరడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన మంత్రి సచివాలయ పరిధిలో 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకునేందుకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే పంచాయతీలో సాధారణ నిధులు 20 లక్షల రూపాయలు ఉన్నాయని మొత్తం 40 లక్షల రూపాయలతో సుమారు కిలోమీటర్ దూరం గ్రామంలో పలుచోట్ల డ్రైనేజీ పనులను చేపట్టామని ఆయన తెలిపారు. పనులను కూడా నాణ్యత ప్రమాణాలను పాటించి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తీ న్నెలపూడి బ్రహ్మానందం, ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి,వాలంటీర్లు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు దారుణం

విశాలాంధ్ర - కావలి: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ముందస్తు అరెస్టులు దారుణమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్ విమర్శించారు. కావలికి ముఖ్యమంత్రి రాక సందర్భంగాశుక్రవారం ఉదయం కావలి రూరల్ పోలీసులు భాస్కర్ కు నోటీసులు అందజేశారు. ఎటువంటి కార్యక్రమాలకు అనుమతి లేదని, నోటీసును కాదని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు. అనంతరం అఖిలపక్షం కన్వీనర్ కరవది భాస్కర్, తెలుగుదేశం పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, బిజెపి నేతలు బ్రహ్మానందం, మంద కిరణ్ లను ముందస్తు అరెస్టు చేసి కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంద ర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఇది అత్యంత అప్రజాస్వామిక చర్యని, ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలకు హక్కు ఉందని, భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్య హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. నేటి పాలకులు రాజ్యాంగ హక్కులను కూడా కాలరాయడం అంటే నియంత్రత్వ వ్యవస్థను అమలు చేయడమేనని, ఇటువంటి అప్రజాస్వామిక చర్యలను ప్రజలు నిరసించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని శివరామ సుబ్బయ్య కాలనీలోని పేదలకు సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర శుక్రవారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన రాణా ప్రతాప్ -వసంత దంపతుల కుమార్తె వినూత్న చార్వి రెడ్డి 10వ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోయి వృధా ఖర్చులు చేయకుండా దాతలు పేదలకు ఒక్క పూటైనా ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

జీవో నెం1 రద్దు జగన్ కి చెంపపెట్టు: ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జీవో నెంబర్ ఒకటి కోర్టు రద్దు చేయడం నిరంకుశ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటిది అని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. జీవో నెంబర్ ఒకటి రద్దు పై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. వైయస్సార్సీపి ప్రభుత్వానికి కోర్టులు ఎన్నిసార్లు చివాట్లు పెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో జగన్ లాంటి నిరంకుశ ముఖ్యమంత్రి వస్తారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఊహించి రాజ్యాంగంలో పౌర హక్కులు భద్రపరిచారని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సభలకు, యువ నాయకుడు లోకేష్ పాదయాత్రకు వేలాదిమందిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, అది చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టి,ప్రతిపక్షాల గొంతు నొక్కటానికి చీకటి జీవో నెం 1ని తెచ్చారని అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు తలుచుకుని ఉంటే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేవాడా అని అన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వం లో మాట్లాడిన వారిపై కేసులు పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు కుయుక్తులు పన్నినా రాబోవు ఎన్నికల్లో ప్రజలు జగన్ కి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని జీవో నెంబర్ ఒకటిపై ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని కలవళ్ళ గ్రామ సర్ప%శీ%చ్ దుగ్గిరాల రాఘవులు కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధి తో తీవ్ర అనారోగ్యానికి గురై బాధపడుతున్నాడు. కుటుంబ యజమాని అనా రోగ్యానికి గురవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా చితికి పోయి. శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సూచనల మేరకు వైసీపీ రాష్ట్ర యువజన నాయకుడు గణేషం గంగిరెడ్డి, సర్పంచ్ రాఘవ భార్య ,చిన్న పిల్లల తో కలిసి నేడు కావలి బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి వారి పరిస్థితిని వివరించడం జరిగింది.వెంటనే స్పందించిన ముఖ్య మంత్రి తక్షణ సాయంగా 1లక్ష రూపాయలు చెక్కు అందజేయడమే కాకుండా,రాఘవకు కిడ్నీ బాధితులకు అందించే పింఛన్ నెలకు 10 వేలు వెంటనే అమలుచేయాలని అధికారులను ఆదేశించారు. తమ కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించిన ముఖ్యమంత్రికి, శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి కి రాఘవ కుటుంబ సభ్యులు కృత్ఞతలు తెలియజేసారు.

మాలేపాటి నివాసం వద్ద పోలీసుల పహారా

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ను నెల్లూరులోని ఆయన నివాసం వద్ద శుక్రవారం పోలీసులను భారీగా మోహరించారు. నెల్లూరు హరనాథపురంలోని సెంటర్ వద్ద గల మహాలక్ష్మమ్మ దేవాలయానికి సుబ్బానాయుడు నడిచి వెళ్తానన్నా ఒప్పుకోకుండా కారులోనే వెళ్లాలని పోలీసుల ఆదేశాలు ఇచ్చి వారు కూడా వెంట వెళ్లారు. అనంతరం సుబ్బనాయుడు వాహనంలోనే పోలీసులు తిష్ట వేశారు.

ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి కావలి పర్యటన

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పటిష్ట బందోబస్త్ నడుమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కావలి పర్యటన జరిగింది. ముఖ్యమంత్రికి గుంటూరు రేంజ్ డిఐజి జి. పాలరాజు జిల్లా ఎస్పీ, కలెక్టర్ , ప్రజాప్రతినిధులు ముగ్గురు అడిషనల్ ఎస్పీల పర్యవేక్షణలో ఎస్పీ ఆధ్వర్యంలో విజయవంతంగా బందోబస్త్ నిర్వహించారు. సమయ పాలనతో బందోబస్తు నిర్వహించిన సిబ్బంది నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరికీ ఎస్పీ అభినందనలు తెలిపారు. మీటింగ్ ప్రదేశాలలో ప్రజలతో సహేతుకంగా మెలుగుతూ ప్రశాంతంగా బందోబస్త్ నిర్వహించారు. బందోబస్త్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగిన సూచనలు ఇచ్చిన ఎస్పీ ఎటువంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ, అన్ని రకాల వాహనాలు నిలిపేలా పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. సహకరించిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల అధికారులు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: చుక్కల భూముల సమస్యను శాశ్వతం గా పరిష్కారం కొరకు నెల్లూరు జిల్లా కావలికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రెడ్డిని అభినందించారు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన

ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ అధ్యాపకుల రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-తిరుపతి బ్యూరో: ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ అధ్యాపకుల రాష్ట్ర నాయకులు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరు లో కలిసి కాంట్రాక్టు లెక్చరర్ల కు సంబంధించిన వివిధ విషయాల పై చర్చించారు. . ఈ సందర్భంగా తమ సమస్యలపై ఎమ్మెల్సీ తో చర్చించారు. ప్రస్థావించిన విషయాలను ప్రభుత్వ పెద్దలు,అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్చించి పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితెలిపారుత్వరలోనే ప్రభుత్వం అన్ని విషయాలపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

సిఎం కాన్వాయ్‌లోకి దూసుకెళ్లిన బిజెపి నేతలు

విశాలాంధ్ర - కావలి: చుక్కల భూముల శాశ్వత పరిష్కారం కోసం శుక్రవారం కావలి కి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి బిజెపి నేతలు షాక్ ఇచ్చారు. స్థానిక జడ్పీ గ్రౌండ్ లోని హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో ఒక్కసారిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు అడ్డుకున్నారు. వెంటనే స్పందించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. కాన్వాయ్ లోకి రావడానికి ప్రయత్నించిన నాయకుల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. కాళ్ళతో వారిని తొక్కి పెట్టారు. అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తరలించారు. స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అవీనితి, దోపిడీ ని సిఎం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో కాన్వాయ్ లోకి ప్రవేశించామని బిజెపి నేతలు తెలిపారు.

సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాల మే 14నజీ తెలుగులో

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో : సంగీత ప్రయాణంలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైంది. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుంది. ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ఎవరోతెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ని తప్పక చూడండి, మీ జీతెలుగులో!. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ పంచ్లు, ముచ్చటైన ముగ్గురు జడ్జిల కామెంట్స్తో ఈ ఫినాలే ఎపిసోడ్ వినోదం పంచనుంది. ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్లో విజేత ఎవరో ప్రకటించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు మెలొడీ బ్రహ్మ మణిశర్మ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. అంతేకాదు ఈ సంగీత ప్రయాణ చివరి అంకంలో 'అన్నీ మంచి శకునములే', 'ఉగ్రం' చిత్రబృందాలు కూడా పాల్గొని కంటెస్టెంట్స్ ని ఉత్సాహపరిచాయి. ఈ ఎపిసోడ్లో కామెడీ హీరో అల్లరి నరేష్ 'ఇంకీ పింకీ పాంకీ.పాటపాడి నవ్వులు పూయించారు. హృదయాలను హత్తుకునే పాటలతో సాగే ఈ సంగ్రామంలో నెగ్గి విజేతగా నిలిచిన సరిగమప ఛాంపియన్ షిప్ టైటిల్ విన్నర్ ను మణిశర్మ అందుకున్నారు.

ముఖ్యమంత్రి నిర్ణయం రైతాంగానికి ఉపయోగకరం

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - కావలి: దశాబ్దాల సమస్యకు చరమగీతం పాడుతూ చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం రైతాంగానికి ఉపయోగకరమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు పండుగ రోజని, ఎన్నో ఏళ్ళుగా చుక్కల భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతన్నల సమస్యను సీఎం పరిష్కరించారన్నారు. సీఎం రైతుల పక్షపాతని, ఆయన తండ్రి బాటలో ముందుకెళుతూ, రైతాంగానికి వెన్నుదన్నుగా ఉన్నారన్నారు. నెల్లూరు జిల్లాలో 43 వేల ఎకరాల చుక్కల భూములు ఉన్నాయని, వాటిని విముక్తి చేస్తూ సీఎం తీసుకున్న నిర్ణయం రైతాంగానికి ఉపయోగకరమన్నారు. పిల్లల చదువుల కోసం దేశంలో ఏ సీఎం చేయని విధంగా వేల కోట్లు ఖర్చుపెట్టి స్కూల్స్ రూపురేఖలు మార్చారన్నారు. గడప గడపకు వెళుతున్న సమయంలో ప్రతి ఇంటిలో ఏ విధంగా ఆదరిస్తున్నారో అందరికీ తెలిసిందే అన్నారు. ఇంటింటికీ తలుపుతట్టి మరీ పెన్షన్స్ ఇస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి జగనన్న వల్లే సాధ్యమైందన్నారు. ఈ రోజు రామాయపట్నం పోర్ట్ పనులు ఏ విధంగా పరిగెత్తుతున్నాయో మనకు తెలుసని, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు కూడా అతి త్వరలో పూర్తి అవుతున్నాయన్నారు. చంద్రబాబు శంకుస్థాపనలు చేశారే తప్ప ఒక్క పని చేయలేదన్నారు. కావలి పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేస్తే దాదాపు 7,8 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతాంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సోమశిల నుంచి కావలికి నీరు వచ్చే పరిస్థితి లేదని, మాకు సంగం బ్యారేజ్ నుంచి నీరు ఇవ్వాలని కోరారు. కావలి పట్టణంలో రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేస్తే మేం ఆ పనులు పూర్తి చేసుకుంటామని, గతంలో వైఎస్ఆర్ హయాంలో ఇందిరమ్మ కాలనీలో 6 వేల ఇళ్ళు మంజూరు అయ్యాయి కానీ అవి అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తిచేయాలని కోరుతున్నామన్నారు. జగనన్న మళ్ళీ మళ్ళీ సీఎం కావాలని జనం కోరుకుంటున్నారని, చాలా సంతోషంగా ఉందని, మీరు అన్నట్లు వైనాట్ 175, తప్పకుండా గెలుస్తాం అని అన్నారు.

కావలికి సిఎం వరాల జల్లు

కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కావలికి వరాల జల్లు కురిపించారు. బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కు రూ.35 కోట్లు, లింక్ కెనాల్ కు రూ.20 కోట్లు, ట్రంక్ రోడ్డు విస్తరణ పనులకు మరో 15 కోట్లు, గతంలోని 16 వార్డు ఇందిరమ్మ కాలనీల ఆధునీకరణ, మౌళిక వసతులకు రూ.80 కోట్లు కేటాయిస్తామని సభలో ఆయన తెలిపారు.

శుక్రవారం నెల్లూరు జిల్లా కావలిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పర్యటన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిని పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు, అధికారులు అనధికారులు కలిశారు. అందుకు సంబంధించిన దృశ్యమాలిక.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అమ్మపాలెం పంచాయ తీలోని అమ్మపాలెం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మతులకు గురికావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుం డడంతో స్పందించిన సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య కార్యదర్శి రవి కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు. గ్రామ సర్పంచ్‌గా ప్రజలు ఎన్నుకున్నందుకు వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల వివరాలు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్య వేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య ని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నెబోయిన ఓబులు కొండయ్యతో పాటు కార్యదర్శి రవికుమార్, నాయకులు చెన్నెబోయిన శ్రీనివాసులు విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎపియుడబ్ల్యూజె నెల్లూరు జిల్లా మహాసభ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: శనివారం ఉదయం నెల్లూరు దర్గామిట్ట ఎన్జీవో హోంలో జరగనున్న ఎపియుడబ్ల్యూజె నెల్లూరు జిల్లా మహాసభకు జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సభ్యులు హాజరుకావాలని ఉదయం 10:30 ప్రారంభమయ్యే మహాసభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు విచ్చేయుచ్చున్నారు. జర్నలిస్టు మిత్రలు మహాసభకు హాజరై విజయవంతం చేయాలన్నారు.

సోమవారం నుండి నెల్లూరులో ప్రారంభం కానున్న

జిల్లాస్థాయి ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం

-ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ కోర్సు కో-ఆర్డినేటర్

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: మే 15వ తేదీ నుండి నెల్లూరు లోని స్టోన్ హౌస్ పేట,తడికల బజార్ లో గల ఆర్.యస్.ఆర్ పురపాలక ఉన్నత పాఠశాల యందు 5 రోజుల జిల్లా స్థాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల (సెకండరీ గ్రేడ్ టీచర్ల) ఇండక్షన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు కోర్సు సమన్వయ కర్త మరియు ప్రభుత్వ డైట్, పల్లిపాడు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ శిక్షణా కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్ గా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.యస్.గంగాభవాని వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు %ూరా ాజజు-ా%,అమరావతి సంయుక్తంగా ఈ శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం 2 విడతలు గా జరుగుతుందని,మొదటి విడత ఈ నెల 15 నుండి 19 వరకు మరియు రెండవ విడత ఈ నెల 22 నుండి 26 వరకు జరుగుతాయని, ఈ శిక్షణకు 1998,2008 డి.యస్.సి (యమ్.టి.యస్),2018 డి.యస్.సి లో %ా+ు% లుగా నియామకమైన ఉపాధ్యాయులు పూర్వపు నెల్లూరు జిల్లాలోని 46 మండలాల నుండి సుమారు 300 మంది హాజరౌతారని ఆయన తెలిపారు.ఈ శిక్షణ నాన్-రెసిడెన్షియల్పి ధానంలోనిర్వహించ బడుతుందని,రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇవే తేదీలలో శిక్షణ నిర్వహించబడుతూందని, 5 విభాగాలలో (గణితం,తెలుగు, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం,జనరల్ మాడ్యూల్) శిక్షణ జరుగుతూందని,ఒక్కొక్క సబ్జెక్టుకు 4 గురు జిల్లా రిసోర్స్ పర్సన్ లు శిక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు.శిక్షార్థులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని,పాఠశాలల పునఃప్రారంభం అనంతరం శిక్షణాంశాలను బోధనలో అన్వయించి సత్ఫలితాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డైట్ అధ్యాపకులు డాక్టర్ ఆర్.బాలాజీ రావు,జిల్లా రిసోర్స్ పర్సన్ లు పి.సుధాకర్ (తెలుగు) ,వై.అంకయ్య,ఎ.సుబ్బరాయుడు (ఆంగ్లం), సి. హెచ్.వెంకటేశ్వర్లు (గణితం),యమ్, సుబ్బరాయుడు,యమ్.వి శ్రీనివాస్ (పరిసరాల విజ్ఞానం- ,పి.వెంకటేశ్వర్లు,ఏ.రామారావు (జనరల్ మాడ్యూల్) తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన దివ్యాంగులు

విశాలాంధ్ర-నెల్లూరు: కావలి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులను అక్కున చేర్చుకున్నారు. తనను కలిసేందుకు ఎదురుచూస్తున్న వికలాంగులను ప్రత్యేకంగా హెలిపాడ్ ప్రాంగణంలోకి పిలిపించుకుని, వారి సమస్యలను ఆలకించారు. ఆరుగురు దివ్యాంగులు ముఖ్యమంత్రికి తమ ఆవేదన వెలుబుచ్చుకున్నారు. వీరి సమస్యలను ఆలకించిన ముఖ్యమంత్రి తక్షణసాయంగా లక్ష రూపాయలు అందించి, అవసరమైన వైద్య సేవలు సత్వరమే అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ మేరకు ఆరుగురు దివ్యాంగులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, ఆర్డీవో సీనా నాయక్ సమక్షంలో దివ్యాంగులకు తక్షణ సాయంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ప్రత్యేకంగా వికలాంగుల వద్దకు వెళ్లి వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తానే స్వయంగా నమోదు చేసుకుని, ప్రభుత్వపరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ముఖ్యమంత్రిని కలిసిన దివ్యాంగుల వివరాలు

మర్రిపూడి సుబ్బారావు,మెదరమెట్లపాలెం, లింగసముద్రం మండలం, రోడ్డు ప్రమాదంలో కాలు దెబ్బతిని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రికి విన్నవించుకోగా, సాయంగా ముఖ్యమంత్రి గారు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. బత్తిన షణ్ముఖ కుమార్,కలిగిరి, కలిగిరి మండలంజన్యుపరమైన సమస్యతో ఎదుగుదల లేక ఇబ్బంది పడుతున్నాడు. ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రిని కలవగా, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు దుగ్గిరాల రాఘవకలవల్ల గ్రామము, వలేటివారిపాలెం మండలం రెండు కిడ్నీలు చెడిపోయి ఇబ్బందులు పడుతున్నాడు. గ్రామ సర్పంచిగా పనిచేస్తున్నాడు. 38 సంవత్సరాల వయసు. ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. కిడ్నీలు మార్పు చేయవలసి ఉన్నది. ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రిని కలవగా, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు నోసం అమూల్యఅరుదైన వ్యాధితో బాధపడుతుంది. రాయ వేలూరు లో వైద్యం చేయిస్తున్నారు. నాలుగు సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి కలవగా లక్ష రూపాయలు సాయం చేశారు.. పిడతల నాగరాజు వేల్పుచర్ల వారి పల్లి గ్రామం,లక్కిరెడ్డిపల్లి మండలంఅన్నమయ్య జిల్లా.ఒక కాలు, ఒక చెయ్యి పూర్తిగా కోల్పోయి ఎటువంటి పని చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నాడు. ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రిని కలవగా, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. పోసిన వెంకట్రావుచెంచు గారి పాలెం, కావలిషుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. మందులకు ప్రతినెల ఎక్కువగా ఖర్చు అవుతుంది. సీఎం గారి దృష్టికి సమస్యలు తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన సీఎం లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు వెంకట అఖిల్ ఊట్లపాలెం, పొదలకూరు మండలం, నెల్లూరు. వెన్నెముక ఆపరేషన్ చేసి ఆరోగ్యం సరిగా లేక బాధపడుతున్నాడు. మరింత మెరుగైన ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి గారికి విన్నవించుకోగా, తక్షణ సాయంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు.